జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 19 | జూన్ | 2025 ◆ పేజీలు : 3

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, జూన్ 18, ప్రజాజ్యోతి :**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాదులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచేలా కృషి చేయాలని సూచిం చారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్, వైరా, భద్రాచలం ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల శాశ్వత పరిష్కారం చూపేవరకు విశ్రమించను

- ప్రజలు ఆశించిన అభివృద్ధిని సాకారం చేయడమే లక్ష్యం
- ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ భవనాలు, నిర్మాణాల నిర్వహణ భాధ్యతను అధికారులు విస్మరించొద్దు
- పాల్వంచ ఏజెన్సీలోని ప్రతిగ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 18, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలంలో ఆవిష్కృతకంగా ఉన్న సమస్యలుకు శాశ్వత పరిష్కారం చూపించేంతవరకు విశ్రమించనని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండల పరిధిలోని కారేగట్టు, సత్యనారాయణపురం, ప్రభాత్ నగర్, తావిశలగూడెం, పాండురంగాపురం, పాత సూరారం, సోములగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో 1కోటి 46లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని అన్నారు ,కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని,

మిగతా 2 లో...

## విద్యార్థులు డ్రాపవుట్ లేకుండా చూడాలి

- కృష్ణసాగర్ గురుకులాన్ని పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్



**బూర్గంపహాడ్,జూన్ 18,(ప్రజా జ్యోతి ):**గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు ఎవరూ డ్రాపవుట్ కాకుండా కళాశాలకు వచ్చేలా ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గురుకుల బాలుర కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో తరగతి గదులు, డార్మెటరీ, వంటగది పరిసరాలు, స్టోర్రూం పరిశీలించారు. కళాశాలలో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానుగుణంగా పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ప్రిన్సిపాల్ ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సలహాలు, సూచనలు ఇస్తుండాలన్నారు. రూ.12లక్షల విలువైన క్రీడా సామాగ్రిని కలెక్టర్ అందించారని, క్రీడల్లో విద్యార్థులు తర్ఫీదు పొంది క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలకు సమయాన్ని కేటాయించాలన్నారు. చదువు పట్ల అశ్రద్ధ చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకుని భవిష్యత్లో మీరు సాధించే లక్ష్యం కోసం

మిగతా 2 లో...

## దర్తి అభా జనభగీరథి అభియాన్ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్




**బూర్గంపహాడ్, జూన్ 18 (ప్రజా జ్యోతి ):**కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన దర్తి అభా జన్ భగీరథి అభియాన్ పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభకు వచ్చిన గిరిజనులకు గ్రామసభలో అధికారులు –చేపడుతున్న కార్యాచరణ, గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల కార్డుల గురించి వివరించారు. ఈ పథకంలో జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో 130 పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో కృష్ణసాగర్ పంచాయతీ ఉందని చెబుతూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు అనేది తప్పనిసరి అని, అలాంటి గుర్తింపు కార్డులను అధికారులే వచ్చి మీ గ్రామస్థుల

మిగతా 2 లో...

# సమస్యల శాశ్వత పరిష్కారం చూపేవరకు విశ్రమించను



(మొదటి పేజీ తరువాయి... )

సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, ఉంద్రాతీ రవి, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, అమృతరావు, వజ్జ వాసు, వెంకట ముత్యం, గురువేష్, సురేష్, సుధాకర్, ప్రభాకర్, రామకృష్ణ, రామాచారి, కృష్ణ, అజిత్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, వివిధ శాఖ ల డి ఈ లు , ఏఈలు అధికారులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రాపవుట్ లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి... )

ప్రయత్నిస్తుండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు మైనర్ రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపాలని ప్రిన్సిపాల్కు పీవో సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## దర్తి అభా జనభగీరథి అభియాన్ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి... )

సమక్షంలో మీకు అందించడం జరుగుతుందన్నారు. ఆధార్, కులధృవీకరణ, ఓటరుగుర్తింపు, రేషన్కార్డు, కిసాన్ సమ్మాన్నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్వోఎస్ఆర్ పట్టాలు, జనదన్ కార్డులు, ఎన్ఆర్ఆజీఎస్ తదితర కార్డులు అర్హులైన ప్రతిగిరిజనులకు అందిస్తారని, వీటివల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకాలైనా సులభంగా తీసుకోవచ్చన్నారు. అర్హులందరికీ తప్పనిసరిగా కార్డులు రిజిస్ట్రేషన్ చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గిరిజనులకు ఆయన చేతులమీదుగా గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలయ్య, ఏవో శంకర్, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఆస్ఐ నర్సింహారావు, ట్రాన్స్కో ఏఈ గుర్రం ఉపేందర్, మోరంపల్లి బంజర్ వైద్యురాలు లక్ష్మిసాహితి, ఐకేపీ ఏపీఎం నాగార్జున, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, మీసేవా నిర్వాహకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కేటీపీయస్ నూతన ప్లాంట్ కు,యన్.యమ్.డీ.సీ ప్లాంట్ పునరుద్ధరణకు కృషి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 18, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో వున్న కేటీపీయస్ 800 మెగావాట్ల నూతన ప్లాంట్ కు,యన్.యమ్.డీ.సీ ప్లాంట్ పునరుద్దరణ కు ముమ్మరంగా క్రుషి చేస్తున్నానని, రెండు ప్లాంట్ ను ప్రారంభిం చుట కు తనవంతు క్రుషిచేస్తున్నానని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హామీ ఇచ్చారు.మంగళవారం హైదరాబాద్ లోని ఆమే నివాసం లో ఐ ఎన్ టి యు సి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్ అధ్యక్ష తన ఆమేను కలిసి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ పాల్వంచను మరలా పారిశ్రామిక ప్రాంతం గా అభివృద్ధి చెందాలంటే రెండు ముఖ్యమైన ప్లాంట్ల ఇటు కేటీపీయస్,యన్. యమ్.డీ.సీ లను ప్రారంభించాలని రేణుకా చౌదరి కి ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు, అందుకు స్పందించిన రేణుక చౌదరి యన్.యమ్. డీ.సీ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ముఖర్జీ చరవాణిలో యన్.యమ్.డీ.సీ స్పాంజ్ ఐరన్ యూనిట్ ను పునః ప్రారంభించాలని కోరారు..రెండు ప్లాంట్స్ ను ప్రారంభించుట కు క్రుషి చేస్తున్నానని త్వరలో అవి నెరవేరుతాయని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఐ ఎన్ టి యు సి పాల్వంచ అధ్యక్షుడు బాలు నాయక్, ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు,నరేష్ లు వున్నారు.

# విద్యార్థులకు క్విజ్ పోటీలు



**ఇల్లందు, జూన్ 18, ప్రజాజ్యోతి:** 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, హోమ్ కంపోస్టింగ్, నిషేధిత ప్లాస్టిక్ ను వాడకుండా మొదలగు అంశాలపై పిల్లలకు మొదట వివరించడం జరిగిందన్నారు. అదేవిదంగా సాధారణ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. విద్యార్థులకు సైతం తడి, పొడి చెత్త గురించి అవగాహన ఉండేందుకు క్విజ్ పోటీలను నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ సంతాపం



**భద్రాచలం ,జూన్ 18,ప్రజాజ్యోతి :**భద్రాచలానికి చెందిన బిజెపి సీనియర్ నాయ కులు మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రే య తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు.మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కా లం నుండి సిద్ధాంత నిబద్ధత తో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిరని,నిస్వార్థంగా సేవలందించారని వారి అకాల మృతి తనను తీవ్ర బాధకు గురిచేసిందని శ్రీ దత్తాత్రేయ పేర్కొన్నారు. మారెమల్ల సుబ్బారావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, సుబ్బారావు తో తనకున్న సాన్నిహిత్యాన్ని దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. మారెమల్ల సుబ్బారావు మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తీరని లోటు అని దత్తాత్రేయ వారి సేవలను కొనియాడారు.శ్రీ మారెమల్ల సుబ్బారావు గారి మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ప్రార్థిస్తున్నట్లు శ్రీ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# ఈనెల 29న సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయండి




**ఇల్లందు, జూన్ 18, ప్రజాజ్యోతి :**ఈనెల 29న ఇల్లందు 24 ఏరియాలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించనున్న సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, కె. సారయ్య లు కోరారు. బుధవారం స్థానిక విఠల్ రావు భవన్ లో జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ అధికార పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడతామని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ముఖ్యపాత్ర పోషించిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కార్మిక, కర్షక, సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు నిర్వహించాలని, నిరుపేదలకు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాగాని హరీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు బొల్లి కొమరయ్య, సదానందం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

**టేకులపల్లి,జూన్18, ప్రజాజ్యోతి:** మండలంలోని స్టేషన్ తడికలపూడి మతిస్థిమితం లేని గుగులోత్ తరుణ్ (20) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 10సంవత్సరాల ఇంటి పైకప్పు నుంచి పడి తలకాయ పగిలి మతిస్థిమితం కోల్పోయాడు. అప్పటినుంచి తల్లిదండ్రులని ఏదో ఒక ఇబ్బంది పెడుతూ ఉన్నాడు అని తెలిపారు. ఈనెల 16వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలియని పురుగుల మందు తాగినాను అని వారికి చెప్పడంతో హుటాహుటిన హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో మృతుడి తండ్రి గూగులోత్ బద్రు ఫిర్యాదు మేరకు ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కరకట్ట ప్రదేశాలలో చెత్త పడేయకుండా చూడాలి





▪ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ,జూన్ 18,ప్రజాజ్యోతి :** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వచ్చి తప్పనిసరిగా గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి స్నానం చేసి దేవుని దర్శించుకుంటారని అందుకు కరకట్ట ప్రదేశాలన్నీ శుభ్రంగా ఉండేలా సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గ్రామపంచాయతీ ఈఓకు ఆదేశించారు. బుధవారం నాడు గోదావరి కరకట్ట పక్కన భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలు చెత్తను ఇష్టం వచ్చినట్టుగా పడవేయడంతో మంటలు చెలరేగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈఓకు సూచనలు ఇస్తూ తడి చెత్త కానీ పొడి చెత్త కానీ ఎవరు కరకట్ట ప్రదేశాలలో వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచాలని, భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరించిన చెత్తను కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ లోనే వేయాలని అన్నారు. కరకట్ట పక్కన చెత్తను పడేయడం వలన దోమలు ప్రబలి భద్రాచలం ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకు ప్రజలు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా మీ వద్దకు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రమే వేయాలని, ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్టు పడవేయకూడదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా ప్రతి వార్డు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని ఆయన అన్నారు.అనంతరం కరకట్ట పక్కన తగలబడి పోతున్న చెత్త ప్రాంతాన్ని ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ప్రబలకుండా అదుపు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

## ఏజెన్సీ ప్రాంతంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

▪ మాజీ ఎంపీ మిడియం బాబూరావు



**భద్రాచలం టౌన్ జూన్ 18(ప్రజాజ్యోతి) :**ఏజెన్సీ ప్రాంతంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, పల్లె దవాఖానాల్లో వైద్యులను నియమించాలని మాజీ ఎంపీ,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబూరావు అన్నారు. బుధవారం భద్రాచలంలోని బండారుచందర్రావు భవనంలో గౌరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైన పరిస్థితుల్లో ఆదివాసీ గ్రామాల్లో జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఏజెన్సీ ప్రాంతంలోమెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని టెస్టులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెదవాఖానాల్లో ప్రభుత్వవైద్యులు, సిబ్బందిని నియమించాలన్నారు. ఆదివాసీలు సాగుచేస్తున్నప్రభుత్వ అసైన్డ్ భూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని భూభారతి గ్రామసభల్లో దరఖాస్తులు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తునికాకుకార్మికులకు 45 రోజులు దాటినా ఫారెస్టు అధికారులు డబ్బులను అకౌంట్లలో వేయలేదని, వెంటనే ఆకు కోసిన డబ్బులను కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారంపుల్లయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం గంగ, మడివి రమేష్, సోయం జోగారావు, కుంజా శ్రీను, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

▪ ఏజే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి




**భద్రాచలం టౌన్, జూన్ 18(ప్రజాజ్యోతి) :**కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత . వహించగా ఏ జె. రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సమ్మెలో అనేక కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మె జయప్రదం కోసం ఉద్యోగులు కార్మికులలో పారిశ్రామిక ప్రాంతాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని ఏ. జె. రమేష్ కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి శ్రీమతి జి పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, కే ప్రతాప్, చంటి, ఎన్ వెంకటలక్ష్మి, పి శివమ్మ, యు రమా, ఎన్ సంతోష్, పి బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై అవగాహన



**టేకులపల్లి,జూన్18, ప్రజాజ్యోతి:** మండలంలోని మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో మండల పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక మండల ప్రభుత్వ వైద్యాధికారి కందుల దినేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పంచాయతీరాజ్ సిబ్బంది,వైద్య సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి వ్యాధులు ప్రబలకుండా ఈ సీజన్ ని ఆరోగ్యకరంగా ముగిద్దామని వారు తెలిపారు.దీని కొరకు ప్రజలలో పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు,పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించే విధంగా ప్రజలలో విస్తృతంగా అవగాహన కలిగిద్దామని వారు తెలిపారు. ముఖ్యంగా దోమలు ఈగలు పెరగకుండా మంగళవారం , శుక్రవారం విధిగా డ్రైడే కార్యక్రమాలు నిర్వహిద్దామని నిల్వ నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి అంశాలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. ఖాళీ నీటి తొట్లను, ఉపయోగించని లారీ టైర్లు,ఆటో టైర్లు, పాడైపోయిన కూలర్లు తొట్లు, ఎక్కువగా నీరు నిలవన్న ప్రదేశాలను గుర్తించి అది వద్ద బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బెలూన్స్ వేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్ రావు,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన జగ్జీవన్ రామ్ సేవా సమితి అధ్యక్షులు



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 18, ప్రజా జ్యోతి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను బుధవారం బాబు జగ్జీవన్ రామ్ సేవా సమితి అధ్యక్షులు దండోరా శ్రీను కలిసి బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు, అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని అందజేశారు, ఈ సందర్భంగా దండోరా శ్రీను త్వరలో బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేస్తున్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ గురించి తెలియజేసి సహాయ సహకారాలను అర్జించడం జరిగిందని దండోరా శ్రీను తెలిపారు, ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు, అనంతరం సమితి నాయకులు కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు దేవులాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి శ్రీను, టి యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్, జూనియర్ గద్దర్, ఎస్.కె బాషా, వాన్కుడోత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం



**టేకులపల్లి,జూన్18,ప్రజాజ్యోతి :** మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో సులానగర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి కందుల దినేష్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించి, పిల్లలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం చక్కటి పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యకరమని అలాగే పిల్లలు ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. హాస్టల్లో తయారుచేసి అందించే ఆహారం మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో అమ్మే ఆహార పదార్థాలను తీసుకోవద్దని సూచించారు.అనంతరం ప్రపంచ యోగ దినోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ సిబ్బందికి యోగా ప్రాముఖ్యతపై వివరించి వారి చేత యోగాసనాలు వేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయ శ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఆయుష్ ఫార్మాసిస్ట్ రజిత ,ఉపాధ్యాయులు సరిత, సుప్రియ, మెహబూబీ ,వెంకన్న, నరసింహమూర్తి ,వెంకటనారాయణ ,స్టాఫ్ నర్స్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.